క్లుప్తంగా

ఇథనాల్ కంపెనీతో రైతులకు నష్టం

మరికల్: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని తెలంగాణ రైతాంగ సమితి ప్రధాన కార్యదర్శి గోపాల్ అన్నారు. కంపెనీ రద్దు కోసం చేపట్టిన దీక్షకు శనివారం ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. కంపెనీ వెదజల్లే కాలుష్యంతో పంట పొలాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. కంపెనీని మూసివేసి, ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

ఆధార్, పాన్ లింక్ ఉన్న అకౌంట్ ఇవ్వాలి

మక్తల్: పట్టణంలోని మార్కెట్‌లో పత్తి విక్రయించే రైతులు తప్పనిసరిగా ఆధార్, పాన్ లింక్ ఉన్న బ్యాంకు అకౌంట్ మాత్రమే ఇవ్వాలని మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్ శనివారం ప్రకటనలో తెలిపారు. 2023–24 సంవత్సరానికిగాను పత్తి సీజన్ ప్రారంభమవుతుందని, సీసీఐకి పత్తి విక్రయించే రైతులు అకౌంట్ ఇవ్వాలని కోరారు. లింక్ లేకుండా ఉన్న అకౌంట్ ఇస్తే డబ్బులు జమ కావని తెలిపారు.

రేపు మెగా వైద్యశిబిరం

మరికల్: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండల వికాసవేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు ఆంజనేయులు శనివారం ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక



కోస్గి: మండలంలోని సర్జఖాన్‌పేటకు చెందిన వివిధ పార్టీల నాయకులు 100మంది శనివారం సర్పంచ్ హరీశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొడంగల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్ల విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ సభ్యత నమోదు



ధన్వాడ: మండల కేంద్రంలోని పాఠశాలల్లో శనివారం పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాద్గిర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ 317 జీఓతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను దశల వారీగా సొంత జిల్లాలకు పంపే బాధ్యత పీఆర్టీయూటీఎస్‌దే అని అన్నారు. అక్టోబర్ 10 తర్వాత పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. త్వరలోనే ఐఆర్, పీఆర్‌సీ ప్రకటన వెలువడుతుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆసోసియేట్ అధ్యక్షుడు శెట్టి రమేష్, జిల్లా గౌరవాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి



ఊట్కూరు: నారాయణపేట, కొడంగల్ పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించాలని జలసాధన సమితి జిల్లా కన్వీనర్ హెచ్ నర్సింహ కోరారు. ఈ మేరకు శనివారం ఎర్గాట్‌పల్లిలో ప్రధాని మోదీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని 69 జీఓను అమలు పరిచేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వెలువడిన 69 జీఓను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సంజయ్, హన్మంతు, తిప్పయ్య, వెంకటప్ప, బాలరాజు, ఆశప్ప పాల్గొన్నారు.

గ్రామస్తుల శ్రమదానం



కృష్ణా: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో శనివారం గ్రామస్తులు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమర్‌కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ఆదివారం కృష్ణా, కాచిగూడ రైలును ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైల్వే మార్గంతో ఈ ప్రాంత ప్రజలకు రవాణాపరంగా మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శంకరప్ప, శక్తిసింగ్ ఠాకూర్, బీరప్ప, కేఎస్ పాటిల్, షబ్బీర్ అలీ, మహదేవ్, నాగేష్, స్టేషన్ మేనేజర్ శశికాంత్ పాల్గొన్నారు.

సమాజంలో అందరూ సమానమే



మాగనూర్ మండలం ఉజ్జెల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



మరికల్‌లో అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఐ శ్రీశైలం



నారాయణపేట మండలం లింగంపల్లిలో..

నారాయణపేట రూరల్: సమాజంలో అందరూ సమానమేనని పోలీసు అధికారులు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం పలు గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సమానంగా సేవలను పొందవచ్చన్నారు. ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రులు ఇతర వ్యాపార కేంద్రాల్లో పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మరికల్: రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకోవాలని ఏఎస్‌ఐ శంకరయ్య, ఆర్‌ఐ శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలసి జీవించాలన్నారు. ఎవరైనా రెండు గ్లాసుల పద్ధతి పాటిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో శివకుమార్, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని ఉజ్జెల్లిలో పోలీసు, రెవెన్యూ అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. మూఢనమ్మకాలను వీడాలని, అందరూ కలిసిమెలసి ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పౌరుల హక్కులకు భంగం కలిగించవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీశైలం, ఏఎస్‌ఐ మన్నన్, సిబ్బంది మహేష్, రెహమత్‌పాషా పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూరు: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. నిడుగుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో 70మంది చిన్నారులు ఉన్నారని, అదనంగా మరో టీచర్‌ను నియమించాలని ఎంపీటీసీ రాఘవరెడ్డి కోరారు. తిమ్మారెడ్డితండాలో విద్యుత్‌లైన్ ఏర్పాటు చేయాలని, తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రాల జారీలో జాప్యం చేస్తున్నారని ఎంపీటీసీ హనుమంతు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సూపరింటెండెంట్ సమీం సుల్తానా స్పందిస్తూ.. వీఆర్‌ఏలు పదోన్నతులపై వెళ్లడం వల్ల సిబ్బంది కొరత ఏర్పడిందని, ధ్రువపత్రాల జారీలో జాప్యం జరగకుండా చూస్తామన్నారు. మండలానికి 13,592 బతుకమ్మ చీరలు వచ్చాయని, గ్రామాల వారీగా పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం నిర్మల తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, వైస్‌ఎంపీపీ ఎల్లాగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ బాల్‌రెడ్డి, సూపరింటెండెంట్ కొండన్న, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, యశోదమ్మ ఉన్నారు.

ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి



మాగనూర్‌లో మాట్లాడుతున్న జలంధర్‌రెడ్డి

మాగనూర్: మహబూబ్‌నగర్‌లో ఆదివారం నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, కూచుకుళ్ల యాదగిరిరెడ్డి కోరారు. మండల కేంద్రంలో జన సమీకరణపై శనివారం పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు ప్రజాగర్జన సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ శ్యామలమ్మ, జంగయ్యయాదవ్, బాల్‌రెడ్డి, కనకరాజు, కర్నిస్వామి, జయానంద్‌రెడ్డి, విద్యాసాగర్, అశోక్‌గౌడ్, రవికుమార్‌రెడ్డి, సుమంత్ పాల్గొన్నారు.

కృష్ణా: మహబూబ్‌నగర్‌లో ఆదివారం నిర్వహించనున్న ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని బహిరంగ సభ ఇన్‌చార్జీ యాదగిరిరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని క్షీరలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి బహిరంగ సభకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ జంగయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నర్సప్ప, అమర్‌కుమార్ దీక్షిత్, రాఘవేంద్ర, శక్తిసింగ్, డీకే కిష్టప్ప, లక్ష్మి, నాగేంద్ర ఉన్నారు.

ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీధర్

దామరగిద్ద: ప్రజాసమస్యల పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీపీ నర్సప్ప, ఎంపీడీఓ శ్రీధర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా 220 ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు లక్ష్యం నిర్దేశించగా, 130 ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ లావణ్య, ఎంపీఈఓ ఉదయ్‌కుమార్, తహసీల్దార్ మమత తదితరులు ఉన్నారు.

సైనిక వీరులకు వందనం



సైనిక వీరులకు వందనం సమర్పిస్తున్న విద్యార్థులు

ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో శనివారం మేరా మట్టి–మేర దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలతో సైనిక వీరులకు వందనం సమర్పించారు. అనంతరం దేశభక్తి పాటలకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సత్యనారాయణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన సైనిక వీరులను విద్యార్థులు, యువత గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జగన్నాథ్‌రావు, నర్సింహ, భాస్కర్, వసంత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ఆశాల నిరసన



మక్తల్‌లో కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు

మక్తల్: ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోవడంలేదని ఆశావర్కర్లు శనివారం పట్టణంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్న ఆశావర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కర్ని డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందిర, అనిత, యశోద, గోవిందమ్మ, పార్వతమ్మ, అమీనా, అనురాధ, నర్సమ్మ, వెంకటమ్మ, స్వాతి, లక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

ధన్వాడ: ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కృష్ణయ్య కోరారు. ఆశావర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి, మౌనిక, సుమిత్ర, జయలక్ష్మి, పద్మమ్మ, వెంకటేశ్వరమ్మ, మంగమ్మ, నర్సమ్మ, మాసమ్మ, యాదమ్మ, అంజిలమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

కోస్గి: ఆశావర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వాతి, సాయమ్మ, లక్ష్మి, రాధ, జరీనా పాల్గొన్నారు.

మాగనూర్: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్లకు వేతనం ఇవ్వాలని సంఘం మండల అధ్యక్షురాలు శాంతమ్మ కోరారు. మండల కేంద్రంలో ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె కొనసాగింది. కార్యక్రమంలో శాంతమ్మ, రేణుక, పద్మమ్మ, వెంకటమ్మ, అనురాధ, శృతి, అనిత, పార్వతమ్మ, కృష్ణవేణి, సరిత పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



నారాయణపేట రూరల్: మైనార్టీ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల కొత్తకోటలో నిర్వహించిన వాలీబాల్, ఖోఖో పోటీల్లో స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను ప్రిన్సిపాల్ మహబూబ్‌ఖాన్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలీబాల్, ఖోఖో పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. క్రీడల్లో మరింత నైపుణ్యం పెంచుకొని రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఖాసీంహుస్సేన్, అబ్దుల్ అలీం, పంకజ్‌దీప్, శివకుమార్, నారాయణ, ఖదీర్, ఫయాజ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక



దామరగిద్ద: మండల కేంద్రంలోని జీపీఎస్ స్కూల్ విద్యార్థి చెన్నకేశవులు క్రీడా పాఠశాలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి చెన్నకేశవులును హెచ్‌ఎం నాగేందర్ శాలువాతో సన్మానించి అభినందించారు. క్రీడా పాఠశాలలో సీటు సాధించడం గర్వకారణమన్నారు. క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

‘దళితబంధు’ వర్తింపజేయాలి



నర్వ: అర్హులైన ప్రతి ఒక్కరికీ దళితబంధు పథకం వర్తింపజేయాలని దండోరా నాయకుడు శరణప్ప కోరారు. మండల కేంద్రంలో శనివారం దాదాపు 200మందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్‌కు వినతిపత్రంతోపాటు దళితబంధు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న దళితబంధు పథకానికి అర్హుల ఎంపికలో పారదర్శకత పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఈశ్వర్, మన్యం, బుడ్డన్న, రాయన్న, సత్యం, వెంకటేష్, ఆంజనేయులు, కురుమూర్తి పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

మక్తల్: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట 20 అక్షరమాలలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భిక్షాటన నిర్వహించారు. అంగన్‌వాడీల సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జలంధర్‌రెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, కర్నిస్వామి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నర్సింహ, గోవింద్‌రాజు, నర్సింహ, శివకుమారి, సునీత, మంజుల, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మి, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

సరకులు మాయం

మాగనూర్(మక్తల్): మక్తల్ మండలంలోని దాసర్‌దొడ్డి ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో ఉండాల్సిన సరకుల కంటే తక్కువగా ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శనివారం కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ సమ్మెలోకి వెళ్లకముందు చూయించిన సరకుల కంటే చాలా తక్కువగా ఉన్నట్లు ప్రాథమిక నిర్ధారణలో తేలిందని తెలిపారు. అందులో కొన్ని సరకులు స్థానిక ప్రాథమిక పాఠశాలలో లభ్యమైనట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, రాజు, వెంకటేష్, దేవప్ప, నారాయణ, వాబన్న పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

ఊట్కూరు: అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించాలని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పలు గ్రామాల సర్పంచులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం మండలానికి 13,592 చీరలను సరఫరా చేసిందని తెలిపారు. గ్రామాల వారీగా అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని సూచించారు. మహిళలు బతుకమ్మ సంబరాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నిర్మల, సర్పంచులు యశోదమ్మ, సులోచన, సుశీలమ్మ, శంకరమ్మ, సరోజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గీత, అంజమ్మ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్

మరికల్: ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖ సూచించారు. మండల కేంద్రంలోని మణికంఠ జూనియర్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యాపకులు బోధించే ప్రతి అంశాన్ని ఏకాగ్రతతో వినాలని, అప్పుడే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. గతేడాది పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్దన్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, రాజేష్, శ్రీకాంత్‌రెడ్డి, రవి, తిరుపతయ్య, రవికిరణ్, రఘు పాల్గొన్నారు.

ధన్వాడ: ప్రణాళికాబద్ధమైన చదువుతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని.. అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సాంబశివుడు, వెంకటేశ్వర్, శ్రీనివాస్, శివకుమార్, రామకృష్ణ, శివయ్య, మల్లేష్, వెంకటలక్ష్మి, సంజీవ్, అరవింద్, హుస్సేన్, నర్సయ్య, వరలక్ష్మి, మెరీ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే లక్ష్యం



మక్తల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన ఆర్యవైశ్యులు

మక్తల్: ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే లక్ష్యమని సంఘం జిల్లా అధ్యక్షుడు సుజేంద్రశెట్టి అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మహాసభకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాసులు, వెంకటేష్, ఎన్ శెట్టి, వీరేష్, సోమప్రకాష్, పత్తిస్వామి, నరేందర్, బాలకృష్ణ, అఖిల్‌కుమార్, వెంకటేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాగనూర్: ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాంగోపాల్ అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్యదర్శి ఈరన్న, సురేష్, వాబయ్య, పత్తి కిష్టయ్య పాల్గొన్నారు.

సహకార సంఘానికి రైతులే వెన్నెముక



మహజన సభలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నర్వ: వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘానికి రైతులే వెన్నెముక అని పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పీఏసీఎస్ ఆవరణలో మహజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరానికిగాను రైతులకు రూ.20లక్షల రవాణా చార్జీలు అందించినట్లు తెలిపారు. వానాకాలం పంటల సాగుకు ఇప్పటికే 20వేల బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు వివరించారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా చూస్తున్నామన్నారు. రైతుల రుణమాఫీ కోసం 437మంది జాబితాను పంపించగా, రుణమాఫీ డబ్బులు అందాయన్నారు. పాలకవర్గం తీర్మానం మేరకు పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఎంపీ నిధులతో సీసీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఫర్టిలైజర్ దుకాణం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఎం.లక్ష్మన్న, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మండ్ల చిన్నయ్య, డైరెక్టర్లు లింగన్న, వెంకటన్న, పల్లె శేఖర్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



మక్తల్‌లో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు



ధన్వాడలో..

మక్తల్: మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇఫ్టూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ, డిప్యూటీ తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులు, పద్మమ్మ, భుట్టో, బాబమ్మ, లలిత, ప్రవీణ్, వెంకటమ్మ, పద్మమ్మ, అనిత, వెంకటమ్మ, లక్ష్మి, జ్యోతి, రాజమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలో మధ్యాహ్నభోజన పథకం కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు తమ పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, రేఖ, సాయమ్మ, ఎర్రమ్మ, సత్యమ్మ, కురుమూర్తి, వెంకట్‌రెడ్డి, భీమమ్మ, అనంతమ్మ పాల్గొన్నారు.

మాగనూర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు కోరారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు బిల్లులు ఇవ్వాలని, కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రమీల, శంకరమ్మ లక్ష్మీదేవమ్మ, గంగమ్మ, గౌసియా, రాధ, సుగుణమ్మ, వెంకటమ్మ, గజలమ్మ, మారెమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.